



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 181 | కర్నూలు | మంగళవారం జూలై 29 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన

## బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం



అమరావతి,జూలై28 : సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉ ందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు- చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ - ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు-.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు- తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు-.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు- ధరల్లో ఉండేలా చూడడంతో పాటు-.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

## సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం

## గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి

## సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు



అమరావతి,జూలై28 : గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉ ందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరిం చారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరి ంచటంలో సింగపూర్ ఏపీకి సహకరి ంచాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభు త్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగి న పొరపాట్లు- పునరావృతం కాకుం డా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమా నంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉ న్నతాధికారులు హాజరయ్యారు.

# ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

## ఎరువుల దుకాణాలను ఆకస్మికి తనిఖీ చేసిన కలెక్టర్



విజయవాడ,జులై28 జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు- మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు- ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని తెలిపారు. రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్‌ఎఫ్) వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు- అధిక రాబడులు, ఆదాయాలు వస్తాయన్నారు. ఇష్టమొచ్చినట్లు- రసాయన ఎరువులు ఉ పయోగిస్తే భూ సారం క్షీణిస్తుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించేందుకు, పీఎం ప్రణమ్ పథక లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. నానో యూరియా వల్ల ఎరువు సామర్థంతో పాటు- సగానికి సగం ఆదా జరుగు తుందని, అందుకే ఈ నానో యూరియా వినియోగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు.

# ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

## వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్

## అబద్దాల రాతలపై చర్యలు తప్పవంటూ ఎక్స్‌లో హెచ్చరిక



అమరావతి,జులై28(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ- , విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ÷-థస్థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై లోకేష్ హెచ్చరించారు.

# సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ





నిజామాబాద్, జూలై 28(శ్రీచక్ర): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో నవీపేట మండల చైర్మన్ డి.రాకేష్ తన స్వంత ఖర్చులతో అభంగపట్నం ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ, రాకేష్ యొక్క సేవలను మాటల రూపంలో చెప్పలేమని, రాతలను రూపంలో రాయలేమని, ఎంత వర్ణించినా తక్కువేనని,అనేక సేవా కార్యక్రమాలలో ముందుంటున్న వ్యక్తి అని అని కొనియాడారు. కరోనా సమయంలో 50 రోజులు కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి, బాటసారులకు, అభాగ్యులకు అన్నదానం చేశారని, అదే విధంగా కష్టం వచ్చిన ప్రతి చోట, సామాన్యులకు అండగా నిలబడి తన ఔన్నత్యాన్ని చాటుకున్న గొప్ప మహానుభావుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న పి.ఆర్.టి.యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సంస్థ ప్రతినిధి డాక్టర్ సాప పండరి దూర ప్రాంతం నుండి వచ్చి సేవలు అందించడం అభినందనీయమని, రాకేష్ చేసే ప్రతి సేవా కార్యక్రమాన్ని అనునిత్యం గమనిస్తున్నామని, స్వార్థం, ఈర్ష్య, రాగద్వేషాలు లేని సజ్జనుడని అన్నారు. నవీపేట మండల విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు మా పాఠశాలను ఎంచుకొని, విచ్చేసిన ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాసర మండల ప్రతినిధి దయాకర్, నవీపేట్ మండల డైరెక్టర్ గైని రాజేశ్వర్, మరియు పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు భూమన్న,జనరల్ సెక్రటరీ శివకుమార్ ఉపాధ్యాయ బృందం సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, మహిళా ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి శ్రీ వినోద పలువురు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు

## వ్యవసాయమంత్రి అచ్చన్నాయుడు

శ్రీకాకుళం,జూలై28 : ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటు-ందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటు-ందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు- దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కమిషనర్‌ను కలిసిన కెపియస్ అధినేత శ్రీహర్ష




కర్నూలు, జూలై 28 (శ్రీచక్ర): నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌ను కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్‌కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగరాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని శ్రీహర్ష పేర్కొన్నారు.

## నాగుల చవితి ప్రజలందరికీ జీవితాల్లో నూతన వెలుగులు నింపాలీ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, జూలై 28(శ్రీచక్ర): నాగుల చవితి వేడుకలను పురస్కరించుకొని నగరంలోని తన నివాసంలో ఉన్న నాగల కట్ట వద్ద రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా ప్రతి సంవత్సరం తమ నివాసంలో ఉన్న పుట్ట వద్ద ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో ఈ ఏడాది కూడా నాగుల చవితి సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులతో పాటు సమీప ప్రాంతంలోని ప్రజలు కూడా వచ్చి ఇక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నాగుల చవితి ప్రజలందరికీ జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు

## విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ నివారణకు డ్రోన్ , శక్తి టీమ్ ల నిఘా తో పటిష్ట చర్యలు మహిళల భద్రతకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న కర్నూలు పోలీసులు






కర్నూలు, జూలై 28(శ్రీచక్ర): కర్నూలు నగరంలోని ఆర్ ఎస్ రోడ్డు లో ఉన్న కెవిఆర్ కళాశాల, మౌర్యన్ దగ్గర ఉన్న చైతన్య కళాశాల ల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో శక్తీ టీం పోలీసులు నిఘాను పటిష్టం చేశారు. సోమవారం శక్తి టీమ్ సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. పాఠశాలలు మరియు కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సంఘటనలు ఎదుర్కొనకుండా ఉండేందుకు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. విద్యార్థుల్లో భద్రతాభావం పెరిగే విధంగా పటిష్ట చర్యలు చేపట్టారు. మహిళలను, అమ్మాయిలను వేధించే ఆకతాయిలను,అనుమానితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి, వారిని అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల, అమ్మాయిల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కర్నూలు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. డ్రోన్ పర్యవేక్షణతో పాటు పోలీసు బృందాలు కూడా పటిష్టమైన పెట్రోలింగ్ చేపట్టాయి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీమతి విజయలక్ష్మి, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి... పోటి పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వ్యక్తులను ఎవ్వరిని నమ్మవద్దు... మోసపోవద్దు .. జిల్లా ఎస్పీ



కర్నూలు, జూలై 28(శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 104 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని తన కుమారుడు తన బాగోగులు చూడడం లేదని కర్నూలు , ఇందిరా గాంధీ నగర్ కు చెందిన రంగలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు. కర్నూలుకు చెందిన వీరస్వామి నా పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ. 8 లక్షలు, 5 తులాల బంగారం తీసుకొని మోసం చేశాడని కర్నూలు , రాధక్రిష్ణ వీధికి చెందిన వి. నాగరాజు ఫిర్యాదు చేశారు. కర్నూలుకు చెందిన హేపెప్సీబా సునీలా కరుణా సాగర్ , ఎలిజెబెత్ లు పాస్టర్ లుగా పని చేస్తున్నారు. మార్కెట్ మాస్టర్ అనే యాప్ లో వి 6 మేనేజర్లు గా పనిచేస్తున్నామని లక్షలలో డిపాజిట్ ఉందని, వాళ్ళు ఇవ్వకుంటే మేము ఇస్తామని , మీ డబ్బులు ఎక్కడికి పోవు నమ్మండి, డబ్బులు బాగా వస్తాయని ఎక్కువ మందిని ఈ యాప్ లో చేర్పిస్తే వాళ్లతో పాటు మీకు కూడా రెట్టింపు కమిషన్ లు, బోనస్ లు వస్తాయని నమ్మించారు. ఎక్కువగా అమాయక మహిళలను లక్ష్యంగా చేసుకుని గ్రూపు లు చేసి ప్రతి ఆదివారం జూమ్ మీటింగ్ తీసుకుంటూ 578 మంది నుండి రూ. 4 కోట్ల వరకు మోసం చేసి తీసుకున్నారు. డబ్బులు ఇవ్వకుండా మార్కెట్ మాస్టర్ అనే యాప్ బ్లాక్ అయిందని, మీతో పాటు మమ్మల్ని మోసం చేశారని నష్టపోయామని మమ్మల్ని మోసం చేస్తున్నారని కర్నూలుకు చెందిన కళ్యాణి, గౌతమి, రాజేశ్వరి, పద్మ,పద్మావతి , నాగరాజు, విజయభాస్కర్ , తాయన్న పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. నా పొలానికి రస్తా వదలకుండా రైతు గొల్ల నాగప్ప అడ్డుపడుతున్నాడని రస్తా విషయంలో తనకు న్యాయం చేయాలని కోడుమూరు మండలం, వర్కూరు గ్రామానికి చెందిన జి. రాముడు ఫిర్యాదు చేశారు. వెల్దుర్తికి చెందిన ప్రశాంత్ బాబు ఢిల్లీలో అనురాగ్ అనే వ్యక్తితో తనకు పరిచయాలు ఉన్నాయని , రైల్వే డిపార్ట్ మెంట్ లో కేడర్ కోర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అందుకోసం ఇంటర్వ్యూ ఉంటుందని రూ. 12 లక్షల 50 వేలు తీసుకొని నన్ను మోసం చేశాడని కర్నూలు, శ్రీనగర్ కాలనీకి చెందిన రవిబాబు ఫిర్యాదు చేశారు. పంచలింగాల దగ్గర ఉన్న నా వ్యవసాయ భూమిలో ఫారెస్టు వారు గాని లేదా నా అనుమతి గానీ లేకుండా 10 టేకు చెట్లను జెసిబితో ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంట్ వారు తొలగించారని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, పంచలింగాల గ్రామం కు చెందిన మాధవరాజు ఫిర్యాదు చేశారు. బి.టెక్ చేసిన తనకు హైదరాబాద్ కు చెందిన షణ్ముక్ సుదర్శన్ అనే వ్యక్తి కన్సల్టెన్సీ పేరుతో గచ్చిబౌలిలో ఐటి సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, జోహరాపురంకు చెందిన గుణశేఖర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూలై 28 (శ్రీచక్ర): అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు...సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ లాగిన్ లో వారం రోజుల నుండి, డిఎస్డిఓ లాగిన్ లో 13 రోజుల నుండి అర్జీలు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు లాగిన్ లో 11 రోజుల నుండి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో వారం రోజుల నుండి 1 అర్జీ, ఆదోని సబ్ రిజిస్ట్రార్ లాగిన్ లో వారం రోజుల నుండి అర్జీలు చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి, డీఎస్డీవో, కర్నూల్ మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పీడీ, మెప్మా పీడి, ఇరిగేషన్ ఎస్ఈ , వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.×విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందివిభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.. అందులో భాగంగానే పరిపూర్ణ అధ్యయన సాధనంతో పూర్తిగా మాట్లాడే పాకెట్ లైబ్రరీ (డైసీ మెషిన్) ను ఈరోజు 3 విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు.. విద్యార్థులు డైసీ మెషిన్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలను పదేపదే తిప్పుకోవద్దు

### చట్టపరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలి చిన్నపాటి పత్రాలకు, పనులకు చరవాణి వినియోగించాలి నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్






కర్నూలు, జూలై 28(శ్రీచక్ర): నగర నలుమూలల నుండి నగరపాలక కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోవద్దని, ఏవైనా చిన్నపాటి పత్రాలు, పనుల కోసం చరవాణి వినియోగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. చట్టపరిధికి లోబడి సమస్యను పరిష్కరించాలని, అందుకు విరుద్ధంగా ఏవైనా ఉంటే అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 23 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిపిఆర్ఓలు వెంకటలక్ష్మి, శ్రీనివాసులు , పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. 39వ వార్డు స్టాంటన్‌పురం నందు మురుగు నీరు నేరుగా కెసి కెనాల్‌లో కలవడం ద్వారా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని ఆర్‌పియస్ఎఫ్ ప్రతినిధులు లక్ష్మిప్రశాంత్, దివాకర్ కోరారు. 12వ వార్డు వడ్డేగిరి నందు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువను పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు వేణుగోపాల్, మన్సూర్, సంజన్న కోరారు. ఎఫ్‌సిఐ కాలనీ -1, శ్రీశైల దేవస్థాన ఉద్యోగుల కాలనీ నందు డ్రైనేజీ కాలువలు, రహదారులు నిర్మించాలని స్థానికులు వెంకటరాముడు, మద్దిలేటి, తదితరులు కోరారు. సాయి గణేష్ నగర్, మారుతి గ్రీన్ సిటీ ప్రాంతాల ప్రధాన రహదారిని నిర్మించాలని స్థానికులు శ్రీధర్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. 35వ వార్డు గోవర్ధన్ నగర్ నందు చెత్తకుప్పలు తొలగించాలని, రహదారి నిర్మించాలని సిపిఎం ప్రతినిధులు అక్బర్ బాష, లక్ష్మమ్మ తదితరులు కోరారు.

# డ్వాక్రా సంఘాలకు రూ.1.72 కోట్లు స్త్రీనిధి చెక్కులు పంపిణీ



పిచ్చాటూరు,జూలై 28(శ్రీచక్ర):మహిళల అభ్యున్నతే లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కోనేటిఆదిమూలంపేర్కొన్నారు.సోమవారంపిచ్చాటూరువెలుగుకార్యాలయంలోడ్వాక్రా సంఘాలకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదుగా రూ.1.72 కోట్ల స్త్రీనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు మంగళ హారతులు పట్టి,ఎంపీడీఓ కార్యాలయం గేటు నుండి వెలుగు కార్యాలయం వరకు పువ్వులు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అక్క చెల్లెమ్మలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల కోసం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత బస్సు పథకాన్ని ఆగష్టు 15 వ తేదీ నుండి అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు.ఇప్పటికే తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అందరికీ రూ.15 వేలు చొప్పున డబ్బులు జమ చేసిన సంగతిని ఎమ్మెల్యే గుర్తు చేశారు.త్వరలో ఇళ్ళు లేని పేద మహిళల పేరిట 3 సెంట్లు ఇంటి పట్టాలు,ఇల్లు నిర్మాణం ప్రభుత్వం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.అలాగే ప్రతి మండలంలో సుమారు రూ.10 కోట్లు చప్పున శ్రీనిధి రుణాలు పంపిణీ చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కావడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.అందులో భాగంగానే ప్రస్తుతం మండలంలోని ఈ అవకాశాన్ని అక్క చెల్లెమ్మలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.చివరగా మహిళలకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీఓ శివ కుమార్, ఎంఈఓ హేమమాలిని,ఏపీఎం చంద్ర కళ, క్లస్టర్ ఇంచార్జి బాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు,బుజ్జి నాయుడు,సుమాంజలి, వెంకటరత్నం నాయుడు, రాజేశ్వరి,రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY

మంగళవారం జూలై 29 2025

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలసిన వైసీపీ నాయకులు



వరదయ్యపాలెం,జూలై 28(శ్రీచక్ర)రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన నివాసంలో వైసీపీ నాయకులు కలిశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుమారుదు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేసిన విషయం విధితమే!కష్ట కాలం లో కూడా పెద్దిరెడ్డి వెన్నంటే ఉంటామని వైసీపీ శ్రేణులు తెలిపారు.పెద్దిరెడ్డి ని కలసిన వారిలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, నూకతోటి రాజేష్,బొప్పన తిలక్ బాబు,నరేంద్ర, లోకేష్, తదితరులు ఉన్నారు.

## చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి,జూలై 28(శ్రీచక్ర) : చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు సంబంధిత ప్రదేశాలలో భూ సేకరణ,రోడ్లు పనులను పూర్తి చేసి అందుబాటులోకి వచ్చే విధంగా ఆలస్యం వహించకుండా త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బందిని,అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి,నిక్ సి ఈ ఓ జి.నాగభూషణం సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోట జడ్పీ బాలికల హై స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్సీమేరిగమురళీధర్



కోట జూలై 28 (శ్రీ చక్ర): కోట లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూలుకు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీగూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరిగ మురళీధర్ సోమవారం నాడు సందర్శించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పట్ల పిడి ఎస్ కే మా భాష అలియాస్ (సుభాన్)వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు.హెడ్మాస్టర్ భారతి ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ని ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎమ్మెల్సీ మేరీగ మురళీ దృష్టికి తెచ్చింది. అయితే 40 మంది బాలికల చేత గుంజీళ్లు తీయిస్తూ కొడుతూ ఉంటే అక్కడే ఉన్న ఉపాధ్యాయులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటివి మరోసారి జరగకుండా చూసుకోవాలన్నారు.తప్పు అని తేలితే పీడీని సస్పెన్షన్ కాకుండా డిస్మిస్ చేయాలన్నారు.పిడి ఎస్కే మా భాష పై కేసు కూడా నమోదు చేయడం జరిగిందని ఎస్సై పవన్ కుమార్ ఎమ్మెల్సీ మేరీగ మురళి దృష్టికి తెచ్చారు.అనంతరం ఎమ్మెల్సీ మురళీధర్ నాయకులతో కలిసి ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి హాస్టల్ వార్డెన్ ఉషారాణి తో జరిగిన సంఘటనపై చర్చించారు.హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థినిలకు తగిన భద్రత కల్పించాలన్నారు.వారు జరిగిన సంఘటనతో షాక్ గురయ్యారని వారికి ఆత్మస్థైర్యం నింపాలని సూచించారు.మీ వసతి గృహంలో ఏదైనా ఇతర సమస్యలు ఉంటే నా దృష్టికి కానీ స్థానికంగా ఉన్న మా నాయకుల దృష్టికి గాని తెచ్చినట్లయితే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నెల్లూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు అశ్రీత్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరటపల్లి.మధుసూదన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్,చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,తన్నమాల కోటారెడ్డి, షనీల్ రెడ్డి,సురేంద్ర రెడ్డి,శశిధర్ రెడ్డి,పల్లె మల్లు.విజయ సారధి రెడ్డి,మహిళా నాయకురాలు సుధా రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోట మండల జాయింట్ సెక్రెటరీ పాముల సురేంద్ర,గంప కోటేశ్వరరావు,తిన్నెలపూడి సర్పంచ్ భర్త కర్లపూడి పెంచలయ్య,సుంకర నాగూర్ యాదవ్,ముని కుమార్,ముచ్చకాయల వెంకట కృష్ణయ్య,వలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాంరాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



తిరుపతి,జూలై 28(శ్రీచక్ర): తిరుపతి పరిసర క్షేత్రాలు,పర్యాటక ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ,జిల్లా పర్యాటకాభివృద్ధి కోసం ఆగస్టు 7,8 తేదీల్లో తిరుపతిలో సమావేశం..సమావేశంలో జిల్లా యంత్రాంగంతో పాటు పర్యాటక,దేవాదాయశాఖ అధికారులు పాల్గొంటారని వెల్లడించారు.ఆగస్టు 1న గండికోట పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని ఆలోచన,రాష్ట్రంలోని సుదీర్ఘ సముద్రతీరంలో వాటర్ స్పోర్ట్స్, బీచ్ రిసార్ట్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.వైజాగ్-చెన్నై మధ్య క్రూజ్ ఏర్పాటుకు ప్రయత్నాలు..సీప్లేన్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతన్నమ్మన్నారు.కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్,తిరుమాడ వీధుల్లో భక్తిభావంతో ప్రదక్షిణ..వెంగమాంబ అన్నదాన సత్రంలో అన్నప్రసాదం స్వీకరించారు.తిరుపతి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని,రాబోయే రోజుల్లో తిరుపతి పరిసర క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.సోమవారం తెల్లవారుఝామున తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.కుటుంబంతో కలిసి వైకుంఠ శ్రీనివాసుడి దివ్య దర్శనం చేసుకోవడం అనిర్వచనీయమైన అనుభూతి కలిగించిందని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు బాగుండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని స్వామిని ప్రార్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.తిరుమల శ్రీవారి దర్శనానంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో పర్యాటక అభివృద్ధి కోసం ఆగస్టు 7,8 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగం,పర్యాటక,దేవాదాయ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు.తిరుపతి జిల్లాలోని వివిధ క్షేత్రాలు,పర్యాటక ప్రదేశాలన్నింటిని కలిసి టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వ శాస్కి పథకం క్రింద మంజూరైన గండికోట పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధి పనులకు ఆగస్టు 1వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని ఆలోచన చేస్తున్నామన్నారు.టూరిజం రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పాలసీ ప్రకటనతో తిరుపతి,వైజాగ్ ప్రాంతాల్లో పీపీపీ విధానంలో ఫైవ్ స్టార్ హోటల్లు నెలకొల్పేందుకు పలువురు ఇన్వెస్టర్లు ముందుకొస్తున్నారన్నారు.వాటి ఏర్పాటుకు తాము కృషి చేస్తున్నామన్నారు.అంతేగాక రాష్ట్రంలోని సుదీర్ఘ సముద్రతీరంలో వాటర్ స్పోర్ట్స్, బీచ్ రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.వైజాగ్-చెన్నై మధ్య క్రూజ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.సీప్లేన్ ను పూర్తిస్థాయిలో తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు.ప్రజానీకానికి ఉపయోగపడేలా రిషికొండ ప్యాలెస్ ను తీర్చిదిద్దుతామన్నారు.సీఎం చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృతంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం పర్యాటకరంగానికి పూర్తిగా తిలోదకాలిస్తే కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందన్నారు.అంతకుముందు తిరుమల చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు పర్యాటక శాఖ అధికారులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఇన్ చార్జ్ డా.పసుపులేటి హరిప్రసాద్,చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ దేవర మనోహర్,పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ సిరివెల్లు చిన రాయల్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

# ఏపీ టూరిజం శాఖకు ప్రతిష్టాత్మక అవార్డు



తిరుపతి,జూలై28(శ్రీచక్ర):పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తున్న ఏపీలోని కూటమి సర్కారుకు కీలక అవార్డు దక్కింది.10వ ఇంటర్నేషనల్ టూరిజం కాన్ క్లేవ్ అండ్ ట్రావెల్ అవార్డు(ఐటీసీటీఏ) సంస్థ ఏపీలో చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టులు..ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నిశితంగా పరిశీలించి.. 'ఎమర్జింగ్ కోస్టల్ అండ్ హెరిటేజ్ అవార్డు'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకటించింది.ఈ నెల 26 (శనివారం)న ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్(ఏపీటీడీసీ) మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కాటకు అందించనుంది. ఈ విషయాన్ని ఆమపాలి ఆమ్రపాలి కాటకు అందించనుంది. ఈ విషయాన్ని ఆమ్రపాలి ఎక్స్లో పోస్టు చేశారు.ఎలా దక్కింది?దేశంలోనే అత్యంత సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న 2వ రాష్ట్రంగా ఏపీ ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాన్ని వినియోగించుకుని.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సర్కారు నడుంబిగించింది.ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసింది. 'అఖండ గోదావరి' ప్రాజెక్టు ద్వారా..రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించింది.అదే సమయంలో సీఎం చంద్రబాబు పర్యాటక శాఖకు 'పరిశ్రమ' హోదా కూడా కల్పించారు. తద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగం ద్వారా.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో పాటు..ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా వేశారు.పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా పర్యాటక రంగానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు తన వంతు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే వినూత్న విధానాలు,కొత్త పాలసీలు, విప్లవాత్మక సంస్కరణలకు ఆయన పెద్దపీట వేస్తున్నారు.వీటన్నింటిని గమనించిన ఇంటర్నేషనల్ టూరిజం కాన్ క్లేవ్ అండ్ ట్రావెల్ అవార్డు(ఐటీసీటీఏ) సంస్థ..ఈ సారి అవార్డుకు ఆంధ్రప్రదేశ్ ని ఎంపిక చేసినట్టు ఐసీఎం గ్రూప్ ఎండీ, ఛైర్మన్ అజయ్ గుప్తా, ఐటీసీటీఏ జ్యూరీ సభ్యులు తెలిపారు.కాగా.. ఈ అవార్డుతో రాష్ట్ర పర్యాటకం మరింత పుంజుకునేందుకు.. విదేశీ పర్యాటకలు కూడా రాష్ట్రానికి మరింత పెరిగేందుకు అవకాశం ఉందని ఆమ్రపాలి కాట పేర్కొన్నారు.ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, విజయవాడ, ఎండీ తరపున డా.రమణ ప్రసాద్,పర్యాటక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, తిరుపతి హబ్ వారు ఢిల్లీ లోని లే మెరిడీన్ హోటల్ నందు 26 జూలై 2025, శనివారం న ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న ఘనంగా జరపాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు





బుట్టాయిగూడెం జులై 28 ( శ్రీ చక్ర,) ఈరోజు ఐటీడీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆగస్టు 9 న జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు.సోమవారం కె.ఆర్.పురం ఐటీడీఏలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బాలరాజు "ఆదివాసీల హక్కులు, సంస్కృతి, జీవన విధానాలపై సమాజంలో విస్తృత అవగాహన అవసరం అన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని సందేశాత్మకంగా, ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ప్రభుత్వం, ఆదివాసీ సంఘాలు సమష్టిగా పనిచేయాలి" అని పేర్కొన్నారు.సమావేశంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించే డిపార్ట్మెంటల్ టెస్టులను జిల్లాలో పగడ్బందీగా నిర్వహించాలి.-డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు





భీమవరం జూలై 28,(శ్రీ చక్ర)సోమవారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూలై 29, 30, ఆగస్టు ఒకటిన నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణపై పోలీస్, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, మెడికల్ అండ్ హెల్త్, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిపిఎస్సి 4/2025 నోటిఫికేషన్ ద్వారా నిర్వహించబడుతున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఉదయం సెషన్ 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 3.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సెషన్ కు సంబంధించి కేవలం పరీక్ష ప్రారంభానికి ముందు కేటాయించిన సమయానికి మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు.ఏపీ ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు సరైన ప్రణాళిక బద్ధంగా ఉన్నాయో లేవో చూసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులు ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, సమయానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాకు సంబంధించిన డిపార్ట్మెంటల్ పరీక్షలను భీమవరం డిఎన్ఆర్ అటానమస్ కాలేజీలో నిర్వహించడం జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే 200 మంది అభ్యర్థులు కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## జిల్లాలో మార్గదర్శకుల నమోదు, బంగారు కుటుంబాలకు అనుసంధానం వేగవంతం చేయాలి

పి-4 గ్రామ సభలను నూరు శాతం త్వరితగతిన పూర్తి చేయాలి
జీరో పోవర్టీ సమాజ నిర్మాణానికి స్థితిమంతులు ముందుకు రావాలి.....
జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం జూలై 28( శ్రీ చక్ర)పి4 లో భాగంగా మార్గదర్శకుల నమోదు, బంగారు కుటుంబాల అనుసంధానం అంశంపై సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గం, మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 1,623 మంది మార్గదర్శకులుగా నమోదు కావడం జరిగిందని, 35,831 మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. సమాజంలో మార్గదర్శకులు బంగారు కుటుంబాలని దత్తత తీసుకొని వారికి చేయూతనిస్తే వారు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. మన జిల్లాకు సంబంధించి సంపన్నులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు చాలామంది ఉన్నారని వారిని గుర్తించి పి.4 ఉద్దేశాన్ని అవగాహన కల్పించి మార్గదర్శకులుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో మార్గదర్శకులుగా నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, జిల్లాలోని ఆయా నియోజకవర్గాల, మండలాల పరిధిలోని స్థితిమంతులైన వ్యాపారవేత్తలు పెద్ద రైతులు, పారిశ్రామికవేత్తలు, రైస్ మిల్లర్స్ విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు ప్రైవేటు సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలను ఆయా శాఖలకు సంబంధించి అధికారులు వారిని కలిసి పి.ఫోర్ ఉద్దేశాన్ని, ప్రభుత్వ లక్ష్యాన్ని వారికి అవగాహన కల్పించి స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిధంగా అర్హులైన బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డ్వామా పి.డి కేసిహెచ్ అప్పారావు, డి ఆర్ డి ఏ పి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఇఓ ఈ నారాయణ జిల్లా పరిశ్రమలశాఖ అధికారి యు .మంగపతి రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు



శ్రీచక్ర
మంగళవారం జూలై 29 2025

# ఓవర్ టూ ఢిల్లీయేనా...

విజయవాడ, జూలై 28, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. లిక్కర్ స్కామ్ కేసులో వరసగా అరెస్ట్ లు జరుగుతుండటంతో పాటు తనకు అత్యంత ఆప్తులైన వారిని జైల్లోకి పంపుతుండటంతో వైఎస్ జగన్ ముఖ్యమైన నిర్ణయం వైపుగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే లిక్కర్ స్కామ్ కేసులో పన్నెండు మంది అరెస్టయ్యారు. అందులో తన కార్యాలయంలో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు తనకు అత్యంత ఆప్తులైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ కావడంతో మనస్తాపం చెందిన వైఎస్ జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందులో ఒక ప్రచారానికి వస్తే త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఢిల్లీకి వెళ్లి బీజేపీ నేతలను కలసి ఏపీ లిక్కర్ స్కామ్ విషయంపై చర్చిస్తారంటున్నారు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని, తాను అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో 2019 నుంచి 2024 వరకూ వచ్చిన ఎక్సైజ్ ఆదాయంపై బీజేపీ నేతలకు వివరించే అవకాశముందని ప్రచారం జరుగుతుంది. అయితే జగన్ ఇప్పట్లో ఢిల్లీ వెళ్లే అవకాశాలు లేవని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీకి వెళ్లి ఎవరినీ కలిసే ఉద్దేశ్యం లేదని, మద్యం కేసును న్యాయపరంగానే ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధమవుతున్నారని అంటున్నారు. దీంతో పాటు మరో ముఖ్యమైన ప్రచారం జరుగుతుంది. వైసీపీ నేతలపై అక్రమ కేసులు, అరెస్ట్ లకు నిరసనగా వైసీపీ శాసనసభ్యులందరితోనూ రాజీనామా చేయిస్తారన్న ప్రచారం జరుగుతుంది. తనతో పాటు గత ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలందరి చేత రాజీనామా చేయించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సోషల్ మీడియాలో పెద్దయెత్తున కథనాలు వెలువడుతున్నాయి. అయితే గతంలో మాదిరిగా ఇప్పుడు రాజీనామాల అస్త్రాల ప్రయోగం జగన్ చేయరన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. గెలిచిన నియోజకవర్గాల నుంచి రాజీనామాలు చేసి తిరిగి ఉప ఎన్నికల్లో పోటీ చేయడం అంటే ప్రజలలో ఒకరకమైన వ్యతిరేక భావన ఏర్పడుతుందని భావిస్తున్నారు. నాడు సెంటిమెంట్ కారణంగా రాజీనామాలు చేస్తే వర్కవుట్ అయ్యాయి. కానీ ఇప్పుడు అరెస్ట్ లను సాకుగా చూపి రాజీనామాలు చేయించినంత మాత్రాన జరిగేదేమీ లేదన్న విషయం జగన్ కు తెలియంది కాదు. ఉప ఎన్నికల్లో ఈసారి గెలుపు కూడా కష్టమే అవుతుంది. సెంటిమెంట్ లేకపోగా, సానుభూతి రాకపోగా అసలుకే ఎసరు వచ్చి ప్రస్తుతం పార్టీకి ఉన్న హైప్ కూడా పోతుందని ఆయన గట్టిగా భావిస్తున్నారు. అందుకే కేసులకు భయపడి ఢిల్లీ పెద్దల వద్దకు వెళ్లి సాగిలపడటం, అలాగే ఉన్న ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించడం జరగదని వైసీపీకి చెందిన సీనియర్ నేత ఒకరు చెప్పారు.

# మారనున్న ఓర్వకల్లు

కర్నూలు, జూలై 28, కర్నూలు జిల్లాలోని ఓర్వకర్లు సమీపంలో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ టెస్ట్ రేంజ్‌లో లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిస్సైల్ క్క ఫ్లైట్ ట్రయల్స్‌ను డీఆర్‌డీఏ విజయవంతంగా నిర్వహించింది. భారత రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఈ విజయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా లో ప్రకటించారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు మండలం, పాలకొలను సమీపంలో నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ ఉంది. ఔొంఖీ అనేది అత్యాధునిక రక్షణ సాంకేతికతలను పరీక్షించడానికి డీఆర్ డీఓ ఉపయోగించే కీలక సౌకర్యం, ఇది గతంలో హై-ఎనర్జీ లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ పరీక్షలకు కూడా ఉపయోగించబడింది. జఒఖఉఓ-ఎ3 ఫ్లైట్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి, ఇది భారత్ కు చెందిన డ్రోన్-లాంచ్‌డ్ ప్రెసిషన్ స్ట్రైక్ సామర్థ్యాలలో ఎంతో కీలకమైనది. సిరీస్‌లో మూడు తెలిసిన వేరియంట్‌లు ఉన్నాయి. డీఆర్ డీఓ టెర్మినల్ బాలిస్టిక్స్ రిసెర్చ్ లాబొరేటరీ ద్వారా అభివృద్ధి చేసిన ప్రొడక్షన్ వేరియంట్ బహుళ వార్‌హెడ్ కాన్ఫిగరేషన్‌లతో ఉంటుంది. ఎక్స్‌టెండెడ్ రేంజ్ వేరియంట్, ఇమేజింగ్ ఇన్‌ఫ్రారెడ్ సీకర్ , డ్యూయల్-థ్రస్ట్ ప్రొపల్షన్ సిస్టమ్‌లతో మెరుగైన ఫీచర్లను కలిగి ఉంది. ఈ వేరియంట్ ను 2025లో ప్రదర్శించారు. ఈ మిస్సైల్ సిస్టమ్ తేలికైనది, ఖచ్చితమైనది, వివిధ ఏరియల్ ప్లాట్‌ఫామ్‌లతో అనుకూలంగా ఉంటుంది, ఇది ఆధునిక యుద్ధాలలో వ్యూహాత్మక సౌలభ్యాన్ని అందిస్తుంది. అదానీ గ్రూప్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రాజెక్ట్‌లో కీలక తయారీ భాగస్వాములు. ఈ పరీక్షలు భారత పరిశ్రమ, ముఖ్యంగా ఓఠఇబ స్టార్టప్‌ల సామర్థ్యాన్ని సూచిస్తాయని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. , ఇవి కీలక రక్షణ సాంకేతికతలను గ్రహించి, ఉత్పత్తి చేయడంలో సఫలమవుతున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ సహకారాన్ని ప్రశంసించారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో ముఖ్యమైన అడుగుగా పేర్కొన్నారు .ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా అనంతపురం, కర్నూలు జిల్లాల్లో రక్షణ పరికరాల ఉత్పత్తికి కేంద్ర స్థానంగా మార్చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఇలాంటి ప్రయోగాలు ఏపీలో జరగడం వల్ల మరింత పేరు వచ్చే అవకాశం ఉంది.

## తెలుగు భాషా పరిరక్షణకు వినూత్న ప్రణాళికలు అవసరం

**పి.వి.యన్. మాధవ్**

**రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు**

కడప ,తెలుగు భాషా పరిరక్షణకు వినూత్న ప్రణాళికలు అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం తెలుగు భాషా పరిరక్షణ : కార్యాచరణపై సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ ఇంటి నుండే ఆరంభించాలని, పిల్లలను ఆ దిశగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కవులు, రచయితలు, మేధావులు కలసి చర్చాగోష్ఠులు నిర్వహించి భాషా పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యోగి వేమన విశ్వవిద్యాలయ కులసచివులు (ఇన్‌చార్జ) ఆచార్య పుత్తా పద్మ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం తెలుగు భాషా అభ్యున్నతికి కేంద్రంగా ఉంటూ అనేక సాహిత్య కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు తెలుగుకు సంబంధించిన పలు రకాల పోటీలు నిర్వహిస్తోందన్నారు. ప్రధాన వక్త, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో భాషా పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ బాధ్యతలను అధికార భాషా సంఘం చేపట్టాలన్నారు.

# అధిక పోషక విలువలు కలిగిన గుర్రపు డెక్క వర్మీ కంపోస్ట్ వినియోగానికి రైతుల ముందుకు రావాలి...

జిల్లాలోని 20 మండలాల్లో 60 ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి..
రైతులు ఎరువులు వినియోగం తగ్గించి, గుర్రపు డెక్క వర్మీ కంపోస్ట్ ను వినియోగించాలి...
ఇప్పటికే జిల్లాలోని మూడు ప్రాంతాల్లో ఎస్ హెచ్ జి గ్రూప్ ల ద్వారా గుర్రపు డెక్క వర్మీ కంపోస్ట్ తయారీ. ... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం: జూలై 28, శ్రీ చక్ర జిల్లాలోని సాగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన గుర్రపు డెక్కన్ తొలగించి రైతులకు మేలు చేసేలా వర్మీ కంపోస్ట్ ను తయారు చేసేందుకు సంబంధిత అధికారుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గుర్రపు డెక్కతో వర్మీ కంపోస్ట్ తయారీకి చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని మూడు ప్రాంతాల్లో ఇప్పటికే గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ ను తయారుచేసి అమ్మకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. గత రెండు మాసాలుగా చేపట్టిన చర్యలలో భాగంగా నేటికీ ఫలితాలను చూడగలిగామన్నారు. గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీ, చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారీ కంటే సులువైనదని, అధిక పోషక విలువలు కలిగిందని అన్నారు. కాలువలు, డ్రెయిన్లు ద్వారా సేకరించిన గుర్రపు డెక్కన్ ఎస్ హెచ్ జి మహిళల ద్వారా చాప్ కట్టర్స్ ద్వారా కట్ చేసి ఒక వరుస గుర్రపు డెక్క, దానిపైన పేడ, మరో వరుస గుర్రపు డెక్క ఇలా లేయర్లుగా ప్రాసెస్ చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటిని తిప్పుకోవాలని, సుమారు 45 రోజుల నుండి 60 రోజులు మధ్య 8 నుండి 10 టన్నుల వర్మీ కంపోస్ట్ తయారవుతుందన్నారు. ఈ పనిని ఎస్ హెచ్ జి లకు అప్పజెప్పడం ద్వారా 30 నుండి 40 రోజుల వరకు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో 60 ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల ఏర్పాటుకు డిపిఓ, వ్యవసాయ శాఖ, డ్వామా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఈ ప్రాజెక్టును డివిజన్, మండల స్థాయి అధికారులు విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. వీటిలో అత్యధిక న్యూట్రియెంట్ విలువలు కలిగి ఉంటాయన్న విషయం ఇప్పటికే ప్రయోగాత్మకంగా రుజువయిందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఆక్వా కల్చర్ రైతులు వినియోగించుకోవాలని సూచించారు.జూన్ కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ పిడి ఎమ్.ఎస్.ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, డిపిఓ ఎ.రామనాథ్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి కే.ఎస్.వి నాగలింగాచార్యులు, డ్వామా, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీ, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత

తిరుపతి, జూలై 28, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు."కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు."బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు. ప్రతిష్టాత్మక "పీ4" పథకంపై ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు నేడు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో "పీ4" పథకం లోగోను ఆవిష్కరించారు."ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు

# చెత్త తీసుకెళ్లి,...బహుమతులు తీసుకోండి

గుంటూరు, జూలై 28,చెత్తే కదా అని వేస్టు కింద లెక్కగట్టకండి. చెత్త కాదు అది సంపద అంటోంది ఏపీ ప్రభుత్వం. అందుకే చెత్త సేకరణ చేస్తోంది. చెత్తతో సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతోంది. ఇదే క్రమంలోనే గుంటూరు జిల్లా పొన్నూరును చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు అధికారులు నడుం బిగించారు. పొన్నూరు మున్సిపాలిటీ ఐటీసీ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఇక ఒప్పందంలో భాగంగా పొన్నూరు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెత్త సేకరణపై ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పిస్తారు. అలాగే ఓ సంచి అందిస్తారు. స్కూలుకు వచ్చేటప్పుడు ఈ సంచీలో ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకురావాల్సి ఉంటుంది. ఆ చెత్తను తూచి వారికి బహుమతులు అందిస్తారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే పట్టుదలతో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలాగే చెత్త వేస్తే నిత్యావసరాలు ఉచితంగా పంపిణీ చేసే స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని గుంటూరు గ్రామీణ మండలంలో ఇటీవల పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించారు. వీటితో పాటుగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతున్నారు. తాజాగా గుంటూరు జిల్లా పొన్నూరును చెత్తరహిత పట్టణంగా మార్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. పొన్నూరులో తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తూ ఉంటారు. అయితే ఇక్కడి నుంచి వ్యర్థాల తొలగింపు లేకపోవటంతో డంపింగ్ యార్డులో చెత్త గుట్టలు గుట్టలుగా పెరిగిపోయింది. ఈ స్థాయిలో చెత్తను బయటకు తరలించాలంటే పొన్నూరు మున్సిపాలిటీకి ఆర్థికంగా ఇబ్బందిగా మారింది.ఈ నేపథ్యంలోనే పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చెత్తను తరలించేందుకు ఐటీసీ సంస్థతో పొన్నూరు మున్సిపాలిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ సూచనలతో పొన్నూరు మున్సిపాలిటీ, ఐటీసీ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో చెత్త సేకరణకు కొత్త విధానాన్ని పొన్నూరు మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. ఇక్కడి నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా మరికొన్ని చోట్ల ఇదే తరహా విధానాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నాయి.ఈ విధానంలో భాగంగా పొన్నూరులోని స్కూళ్ల విద్యార్థుల నుంచి చెత్త సేకరించి వారికి ప్రోత్సాహకాలు అందించనున్నారు. పొన్నూరు పరిధిలోని జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ప్రాథమిక పాఠశాలల్లో సుమారుగా 1500 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు అంచనా. ఐటీసీ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు చెత్త సేకరణ, వాటి నుంచి సంపద ఎలా సృష్టించవచ్చో అవగాహన కల్పిస్తారు. అలాగే ప్రతి విద్యా?ర్థికి ఓ సంచీని అందజేయనున్నారు. రోజూ ఉదయం పాఠశాలకు వచ్చే సమయంలో విద్యార్థులు ఆ సంచీలో తమ ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకుని రావాల్సి ఉంటంది. అలా తీసుకువచ్చిన పొడిచెత్తను తూకం వేసి.. ఆ బరువు ప్రకారం విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తారని పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.లాగే మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికి వెళ్లి మున్సిపాలిటీ అధికారులు, ఐటీసీ ప్రతినిధులు చెత్త సేకరణ, ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. అలాగే సేకరించిన తడిచెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చే ప్రయత్నం చేస్తామని పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.

# 2026 నాటికి స్టీల్ ప్లాంట్ పూర్తి

కడప, జూలై 28, వైఎస్సార్ కడప జిల్లా వాసులకు గుడ్ న్యూస్.. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తరుణం సమీపిస్తోంది. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు విషయం చాలా రోజుల నుంచి నడుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సున్నపురాళ్లపల్లెలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ.. ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని, చర్యలు తీసుకోవాలని విద్యుత్, పరిశ్రమలు, జలవనరులు, రెవెన్యూ, ఆర్థిక శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. రూ.4,500 కోట్లతో సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. రూ.11,850 కోట్లతో స్టీల్ ప్లాంట్ రెండో దశ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.మరోవైపు సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జేఎస్‌డబ్ల్యూ సంస్థకు ఏపీ ప్రభుత్వం 1100 ఎకరాల భూమిని కేటాయించిన సంగతి తెలిసిందే. ఎకరా రూ. 5లక్షల చొప్పున ఈ భూమిని కేటాయించింది. 2026 జనవరి నాటికి కడప స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు ప్రారంభించాల్సి ఉంది. అలాగే 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. ఇక 2029 ఏప్రిల్ సమయానికి స్టీల్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలపటంతో సకాలంలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న జేఎస్‌డబ్ల్యూ సంస్థకు ప్రోత్సాహకాలు ఇవ్వటంతో పాటుగా విద్యుత్, నీరు, ఇతరత్రా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మరోవైపు సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులను 2031 జనవరి నాటికి మొదలుపెట్టనున్నారు. 2034 ఏప్రిల్ వచ్చేసరికి స్టీల్‌ప్లాంట్‌లో రెండో దశలోనూ ఉత్పత్తి ప్రారంభించాలని నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని 13వ షెడ్యూల్ ప్రకారం కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే మూడు మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో రెండు దశలలో కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మొదటి దశలో ఒక మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలని.. రెండో దశ కల్లా ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో 2 మిలియన్ టన్నులకు పెంచుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం జేఎస్‌డబ్ల్యూ సంస్థకు 1100 ఎకరాల భూమిని 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చారు.ఇక కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే పలుసార్లు శంకుస్థాపనలు చేశారు. 2023లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ భూమి పూజ చేసింది. తాజాగా జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలపటంతో పనులు వేగం పుంజుకోనున్నాయి. ఈ స్టీల్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా 3,200 మందికి, పరోక్షంగా 25,000 మందికి ఉపాధి అవకాశాలు.లభిస్తాయని అధికారులు చెప్తున్నారు.


# స్పోర్ట్స్ న్యూస్

## మామ.. ఆఖరి మ్యాచ్ గెలవండి: రిషభ్ పంత్



ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించాలని టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ సహచర ఆటగాళ్లను కోరాడు. దేశం కోసం గెలుద్దామని పిలుపునిచ్చాడు. ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్‌ను అద్వితీయమైన పోరాటంతో టీమిండియా డ్రా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో బంతి అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో పంత్ కుడికాలి చివరి వేలికి ఫ్రాక్చర్ అయ్యింది. ఈ గాయంతోనే తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన పంత్.. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమయ్యాడు. కానీ జడేజా-వాషింగ్టన్ సుందర్ ఆ అవసరం రాకుండా ఆడి మ్యాచ్‌ను డ్రా ముగించారు. తీవ్రంగా గాయపడిన పంత్.. ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. అతనికి 6 వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు.ఈ క్రమంలోనే నాలుగో టెస్ట్ అనంతరం టీమిండియా ఆటగాళ్లను ఉద్దేశించి రిషభ్ పంత్ మాట్లాడాడు.'నా జట్టుకు ఒకే ఒక్క సందేశం ఇస్తున్నా. మామ మనం గెలుద్దాం. దేశం కోసం విజయం సాధిద్దాం. వ్యక్తిగత లక్ష్యం కంటే జట్టు కోసం ఆడుదాం. నేను వ్యక్తిగత ప్రదర్శనల కంటే జట్టుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తా. నా సహచర ఆటగాళ్లంతా ఇలాంటి సమయంలో అండగా ఉండటం బాగుంది. దేశం కోసం ఆడేటప్పుడు జట్టు ఒత్తిడిలో ఉన్నా సరే ప్రతీ ఒక్కరూ మద్దతు ఇస్తారు. అలాంటి భావోద్వేగాలను వివరించడం చాలా కష్టం. నా దేశం తరఫున ఆడడాన్ని ఎప్పుడూ గర్వంగానే భావిస్తా.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.రిషభ్ పంత్‌పై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. 'నేనెప్పుడూ వ్యక్తిగత ప్రదర్శనల గురించి మాట్లాడను. నాకు అది నచ్చదు. కానీ మాంచెస్టర్ టెస్ట్‌లో రిషభ్ పంత్ గాయంతో బ్యాటింగ్ చేసి జట్టుకు విలువైన పరుగులు అందించాడు. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తి. అతన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. అతన్ని ఎంత ప్రశంసించినా తక్కువే.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

## అతన్ని ఎంత పొగిడినా తక్కువే: గంభీర్





ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు. గాయంతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు.'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా? అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం. బెన్ స్టోక్స్ అలా ఎలా అడుగుతాడు? ఇంగ్లండ్ ఆటగాళ్లే ఇలా సెంచరీకి చేరువగా ఉన్నప్పుడు అతను ఇలానే డ్రాకు ఒప్పుకునేవాడా? జడేజా, సుందర్ సెంచరీలు చేసుకోవడానికి పూర్తి అర్హులు. మేం ఎవర్నీ సంతోషపెట్టడానికి ఆడటం లేదు. జట్టు గెలుపు కోసం మాత్రమే ఆడుతున్నాం.'అని గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.బుమ్రా ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లాడకపోయినప్పటికీ.. జట్టులోని పేసర్లంతా ఫిట్‌గానే ఉన్నారని గంభీర్ స్పష్టం చేశాడు. ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయడమే తమ లక్ష్యమని చెప్పాడు.

## ఇంగ్లండ్ తొండాట.. బాల్ టాంపరింగ్ చేస్తూ కెమెరాకు చిక్కిన పేసర్!

భారత్‌తో నాలుగో టెస్ట్‌లో విజయం కోసం ఇంగ్లండ్ చేయని ప్రయత్నం చేయలేదు. ఆఖరి రోజు ఆటలో భారత బ్యాటర్లను ఔట్ చేసేందుకు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్ని విధాల ప్రయత్నించాడు. తన వద్ద ఉన్న అన్ని వ్యూహాలను అమలు చేశాడు. పదే పదే బౌలర్లను, ఫీల్డ్ సెటప్‌ను మార్చాడు. కానీ ఆశించిన ఫలితం దక్కలేదు. భారత బ్యాటర్లను రెచ్చగొట్టేలా నోటికి కూడా పని చెప్పాడు. స్లెడ్జింగ్‌తో కవ్వించాడు. అయినా భారత ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఏకాగ్రత కోల్పోకుండా ఓపికగా బ్యాటింగ్ చేశారు.జిడ్డు బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. దాంతో విసిగిన ఇంగ్లండ్ ఆటగాళ్లు తొండాటకు కూడా ప్రయత్నించారు. బంతి ఆకారాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశారు. ఇంగ్లండ్ పేసర్ బ్రైడన్ కార్స్.. బంతిని కాలి కిందేసి తొక్కడం కెమెరాలకు చిక్కింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. క్రికెట్‌లో బాల్ టాంపరింగ్ పెద్ద నేరం. బంతి ఆకారాన్ని దెబ్బతీసి కొత్త బంతిని అడగడం లేదా, స్వింగ్‌కు అనుకూలించేలా బంతిని మార్చడం వంటివి ఆటగాళ్లు చేస్తుంటారు.గతంలో ఇలా బంతి ఆకారాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసిన ఆటగాళ్లు ఐసీసీ నుంచి కఠిన శిక్షలు ఎదుర్కొన్నారు. అంపైర్లు కూడా బాల్ టాంపరింగ్ చేయకుండా ఆటగాళ్లపై ఓ డేగ కన్ను వేస్తారు. ఇలాంటి ఘటనలు జరగవద్దనే ఆట ఆగిన ప్రతీసారి అంపైర్లు బంతిని అడిగి మరీ తీసుకుంటారు. ఆటగాళ్లు కూడా ఓవర్ పూర్తయిన వెంటనే అంపైర్‌కు బంతిని అందిస్తారు.ఐసీసీ రూల్స్ ప్రకారం బంతి ఆకారం దెబ్బతీయడం పెద్ద నేరం. టవల్‌తో, ఉమ్మి, చెమటతో బంతిని పాలిష్ చేయవచ్చు. కానీ ఇతర వస్తువులతో బంతిని పాలిష్ చేయడం, ఆకారం దెబ్బతీయడం వంటివి చేయకూడదు. చేతి గోళ్లతో గీకడం, కాళ్ల కిందేసి తొక్కడం కూడా టాంపరింగ్ కిందకే వస్తుంది. బాల్ ట్యాంపరింగ్ అనేది ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ లెవెల్ 3 నేరంగా పరిగణిస్తారు. ఈ నేరం కింద కనిష్టంగా 6 టెస్ట్ మ్యాచ్‌లు, 12 వన్డే మ్యాచ్‌లు నిషేధం విధిస్తారు. ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్, స్మిత్ బాల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నించి రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొన్నారు. బ్రైడన్ కార్స్‌పై కూడా నిషేధం విధించాలని టీమిండియా ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.ఈ మ్యాచ్‌ను టీమిండియా డ్రా చేసుకుంది. రవీంద్ర జడేజా(185 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 107 నాటౌట్), వాషింగ్టన్ సుందర్(206 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 101 నాటౌట్) అజేయ శతకాలతో ఓటమి నుంచి గట్టెక్కించారు.






## భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా దివ్య.. ప్రశంసించిన చెస్ దిగ్గజం



భారత చెస్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ రికార్డు సృష్టించింది. రెండు రోజులుగా ఉత్కంఠ రేపుతున్న ఫిడే మహిళల వరల్డ్ కప్ లో ఛాంపియన్‌గా అవతరించింది. రెండుసార్లు వరల్డ్ విన్నర్ కోనేరు హంపిని ఓడించి విజేతగా నిలిచిందీ యవకెరటం. భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా హోదాను సొంతం చేసుకుంది దివ్య. అంతేకాదు వచ్చే ఏడాది టోర్నీకి అర్హత కూడా సాధించింది.జార్జియా వేదికగా జరిగిన ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్లో హంపి, దివ్య హోరాహోరీగా తలపడ్డారు. తనకంటే సీనియర్ అయిన తెలుగు తేజానికి 19 ఏళ్ల దివ్య గట్టి పోటీనిచ్చింది. ఈ మెగా టోర్నీ ఫైనల్లో తొలి రెండు మ్యాచ్‌లను డ్రాగా ముగించారిద్దరూ. దాంతో, టై బ్రేకర్ అనివార్యమైంది. ఈ రౌండ్‌లో వ్యూహాత్మక ఆటతో హంపిని మట్టికరిపించి టైటిల్ ఎగరేసుకుపోయింది దివ్య. ట్రోఫీతో పాటు రూ.43 లక్షల నగదు బహుమతి గెలుచుకుంది మహారాష్ట్ర ప్లేయర్. రన్నరప్ హంపి రూ.26 లక్షలు అందుకుంది.'భారత చెస్‌లో ఇది చరిత్రాత్మకమైన రోజు. మన దేశం నుంచి మరొక గ్రాండ్‌మాస్టర్ పుట్టుకొచ్చింది. ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో విజయం దివ్య ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేయనుంది. ఈ అద్భుత క్షణాలను ఆమెకు జీవితాంతం గుర్తుంటాయి. ఈ విక్టరీ దివ్యను భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడుతుంది' అని ఐదుసార్లు ఛాంపియన్ ఆనంద్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ఫిడే మహిళల చెస్ వరల్డ్‌కప్.. ఛాంపియన్‌గా దివ్య దేశ్‌ముఖ్



జార్జియా: ఫిడే మహిళల వరల్డ్‌కప్ ఫైనల్లో దివ్య దేశ్‌ముఖ్ సంచలనం సృష్టించింది. ఫిడే వరల్డ్ కప్ గెలిచిన తొలి భారతీయ మహిళగా నిలిచింది. ఫైనల్లో కోనేరు హంపిపై ఆ యువ క్రీడాకారిణి విజయం సాధించింది. బ్లాక్ పీస్‌లతో ఆడిన దివ్య..అద్భుతమైన రీతిలో తోటి భారతీయురాలు హంపిని ఓడించింది. హంపి ఘోర తప్పిదం చేసినట్లు విశ్వనాథన్ ఆందన్ తెలిపారు. 54వ మూవ్‌లో ఎఫ్ పాన్‌ను హంపి మూవ్ చేసిందని, దీని వల్ల దివ్య ఆ టైంలో తన పాన్‌ను ఫ్రీ స్పేస్‌లోకి తీసుకెళ్లిందన్నారు. ఇది దివ్యకు బాగా అడ్వాంటేజ్ అయినట్లు ఆయన తెలిపారు.దివ్య దేశ్‌ముఖ్ వయసు 19 ఏళ్లు. ఈ గెలుపుతో ఫిడే వరల్డ్‌కప్‌తో పాటు ఆమెకు గ్రాండ్‌మాస్టర్ టైటిల్ కూడా వచ్చేసింది. ఫిడే కప్‌ను గెలిచిన ఆనందంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నది. హంపితో జరిగిన ఫైనల్ చాలా థ్రిల్లింగ్‌గా సాగింది. హంపిని ఓడించిన దివ్య ఇప్పుడు చెస్ వరల్డ్‌లో సెన్సేషనల్ స్టార్ అయ్యారు. భారతీయ చెస్ క్రీడారంగంలో కొత్త తార అవతరించినట్లు అయ్యింది.విక్టరీ తర్వాత దివ్య మాట్లాడుతూ.. దీన్ని అర్థం చేసుకోవడానికి తనకు టైం పడుతుందని, ఈ విక్టరీ ద్వారా తనకు గ్రాండ్‌మాస్టర్ టైటిల్ రావడం అదృష్టమని, ఈ టోర్నమెంట్‌కు ముందు తనకు ఎటువంటి గుర్తింపు లేదని, ఈ విక్టరీ చాలా విశేషమైందని, మునుముందు ఇంకా ఎంతో సాధించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్ గెలిచిన 88వ భారత చెస్ ప్లేయర్ అయ్యింది దివ్య.

## డ్రా కోసం షేక్‌హ్యాండ్ ఇచ్చిన స్టోక్స్.. నిరాకరించిన జడేజా ..

మాంచెస్టర్: ఇంగ్లండ్, భారత్ మధ్య జరిగిన నాలుగవ టెస్టులో హై డ్రామా చోటుచేసుకున్నది. ఆ మ్యాచ్ డ్రా అయినా.. ఆఖరి రోజు మరో గంటలో మ్యాచ్ ముగుస్తుందనుకున్న సమయంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ఇచ్చిన ఆఫర్‌ను మన క్రికెటర్లు తిరస్కరించారు. ఇక డ్రా అనివార్యం అని తెలిసిన సయమంలో.. బెన్ స్టోక్స్ హ్యాండ్‌షేక్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ ఆ సమయంలో జడేజా 89, సుందర్ 80 రన్స్ వద్ద బ్యాటింగ్ చేస్తున్నారు.స్టోక్స్ చేసిన ఆఫర్‌ను జడేజా స్వీకరించలేదు. సెంచరీకి చేరువలో ఉన్న భారత క్రికెటర్లు.. ముందుగానే డ్రాను అంగీకరించేందుకు ఇష్టపడలేదు. డ్రా కోసం హ్యాండ్‌షేక్ ఇచ్చేందుకు భారత క్రికెటర్లు ఎందుకు నిరాకరించారో స్టోక్స్‌కు అర్థం కాలేదు. దాంతో అతను భారత క్రికెటర్లను వేధించే ప్రయత్నం చేశాడు. రిజల్ట్ రాదు అని తెలిసి కూడా ఎందుకు ఇండియా బ్యాటింగ్ చేయాలనుకుంటుందో జాక్ క్రాలే, బెన్ డకెట్‌కు కూడా అర్థం కాలేదు.ఆ సమయంలో జడేజాపై స్టోక్స్ కామెంట్ చేశాడు. హ్యారీ బ్రూక్ బౌలింగ్‌లో సెంచరీ కొట్టాలనుకుంటున్నావా అని జడేజాపై వ్యంగ్యంగా కామెంట్ చేశాడు స్టోక్స్. దానికి జడేజా బదులిస్తూ తానేమీ చేయలేనన్నాడు. రూల్స్ ప్రకారం భారత బ్యాటర్లు ఇంకా గంట సేపు బ్యాటింగ్ చేసేందుకు అవకాశం ఉన్నది. ఆ దశలో భారత బ్యాటర్ల వైఖరిని నిరసిస్తూ హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయించాడు స్టోక్స్. బ్రూక్ బౌలింగ్‌లో సిక్సర్ కొట్టిన జడేజా టెస్టుల్లో మూడవ సెంచరీ పూర్తి చేశాడు. జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలు పూర్తి కాగానే, ఆ ఇద్దరు ప్లేయర్లు ఇంగ్లండ్ క్రికెటర్లకు షేక్‌హ్యాండ్ ఇచ్చారు. దీంతో మ్యాచ్ డ్రా అయ్యింది.



# డేంజర్ బెల్స్ మోగిస్తున్న కీళ్ళవాతం... జాగ్రత్త




కీళ్లవాతం.. ఇది మన శరీరంలోని కీళ్ళను ప్రభావితం చేసే దీర్ఘకాలిక రుగ్మత. ప్రస్తుతం చాలా మంది కీళ్ళ వాతంతో ఇబ్బంది పడుతున్నారు. కీళ్లవాతాన్ని రుమటాయిడ్ ఆర్థరైటిస్ అని అంటారు. కీళ్లు బిగుసుకుపోవడం, నొప్పి, వాపు వంటి లక్షణాలు కలగడం ఇందులో ప్రధానంగా ఉంటుంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పైన దాడి చేయడం వల్ల కలిగే రుగ్మత .కీళ్లవాతం ఉన్నప్పుడు చాలామందిలో ప్రధానంగా కొన్ని లక్షణాలు కనిపిస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఉదయం పూట నిద్రలేచిన వెంటనే కీళ్లు బిగుసుకుపోయి నడవడానికి ఇబ్బంది పడతారు. కాసేపు విశ్రాంతి తీసుకొని లేచి నడవాలంటే ఎక్కడికక్కడ కీళ్లు పట్టుకు పోయినట్టుగా ఉంటాయి. చేతులు మణికట్టు మరియు మోకాళ్ళ వంటి అనేక కీళ్లు కీళ్లవాతం తో ప్రభావితమవుతాయి నొప్పి వాపు ఎరుపు మరియు మంట వంటి లక్షణాలు ప్రధానంగా కీళ్లవాతం లో కనిపిస్తాయి."నెలలో ఎన్నిసార్లు శృంగారంలో మంచిదో తెలుసా..?"కీళ్ళ వాతం విషయంలో జాగ్రత్తకీళ్లవాతం ఉన్నవారికి కొన్నిసార్లు అలసట, కీళ్ల పనితీరులో తేడాలు కూడా కనిపిస్తాయి. కీళ్లవాతం విషయంలో అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. కీళ్లవాతం ఒక దీర్ఘకాలికమైన సమస్య. దీనిని పట్టించుకోకున్నా , సరిగా మందులు వాడకుండా, జీవనశైలి మార్చుకోకున్నా, సరైన ఆహార నియమాలు పాటించకున్నా ఇది మరింత తీవ్రతరమై జీవితాన్ని నరకం చేస్తుంది."వర్షాకాలంలో చర్మ సమస్యల విషయంలో నిర్లక్ష్యం వద్దు!"రోగ నిరోధక వ్యవస్థ దాడి చేయడం వల్ల కీళ్లవాతం అసలు కీళ్లవాతం ఎందుకు వస్తుంది అనే దానికి ఖచ్చితమైన కారణం తెలియదు. జన్యుపరమైన అంశాలు, పర్యావరణ కారకాలు కూడా కారణం కావచ్చు. కీళ్లలోని సైనోవియం అనే లైనింగ్ పైన మన రోగ నిరోధక వ్యవస్థ దాడి చేయడం వల్ల కీళ్లవాతం సంభవిస్తుంది.ఈ చర్యలతో కీళ్ళ వాతం నుండి విముక్తి "ప్రైవేట్ పార్ట్ వెంట్రుకలు తొలగించాలా వద్దా?.. చాలా మందికి తెలియని నిజాలు!"ఇక కీళ్లవాతం నివారించడానికి మనం తీసుకునే ఆహారంలో ఉప్పును తగ్గించడం ఒక మంచి పద్ధతి. దుంప కూరలను తినకుండా ఉండడం మంచిది. కీళ్లవాతం నుండి ఉపశమనం కోసం వైద్యుల దగ్గర మందులను ఉపయోగించడంతో పాటు ఫిజియోథెరపీ వంటివి చేయించుకోవడం మంచిది. సరైన జీవన శైలి మార్పులు, వ్యాయామం వంటి వాటితో కీళ్లవాతం నియంత్రించవచ్చు.

# వర్షాకాలంలో చర్మ సమస్యల విషయంలో నిర్లక్ష్యం వద్దు!

వర్షాకాలంలో చాలామంది అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటారు. వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు రావడమే కాకుండా అనేక చర్మ సమస్యలు కూడా పెరుగుతాయి. వర్షాకాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి. వాటి నుండి మన చర్మాన్ని కాపాడుకోవడానికి మనం చేయవలసింది ఏమిటి? వంటి వివరాలను తెలుసుకుందాం. వర్షాకాలంలో తేమ పెరగడం వల్ల, ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పుల వల్ల, కలుషితమైన వర్షపు నీళ్ల వల్ల చర్మ సమస్యలు వస్తాయి.వర్షాకాలంలో చర్మ సమస్యలుముఖ్యంగా ఫంగల్ ఇన్ఫెక్షన్లు, మొటిమలు, దద్దుర్లు, చర్మం జిడ్డుగా మారడం లేదా పొడిబారడం అంటే అనేక సమస్యలు సాధారణంగా వస్తాయి. వర్షాకాలంలో వాతావరణంలో ప్రేమ ఎక్కువగా ఉండడం వల్ల సులభంగా వ్యాప్తి చెందుతాయి. చర్మం ఎర్రగా మారడం, చర్మంపై దద్దుర్లు రావడం, దురద పుట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాదు అధిక తేమ వల్ల చెమట వల్ల చర్మం పైన మొటిమలు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ వంటివి వస్తాయి.ఇక చర్మంపై బ్యాక్టీరియా పెరగడం వల్ల దద్దుర్లు వంటివి వస్తాయి. ఇక వర్షాకాలంలో ఎగ్జిమా వంటి సమస్యలు తీవ్రతరం కావచ్చు. అథ్లెట్స్ ఫుడ్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా వచ్చే అవకాశం ఉండొచ్చు. కాబట్టి వర్షాకాలం మన చర్మ సంరక్షణకు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలం కలుషితమైన వర్షపు నీటిలో తడవకుండా కాపాడుకోవాలి. శుభ్రంగా స్నానం చేసి , శుభ్రంగా తుడుచుకొని పొడిగా ఉంచుకోవాలి.వర్షం వల్ల తడిసి వచ్చినట్లయితే వెంటనే తడిసిన దుస్తులను మార్చుకోవాలి. వర్షాకాలంలో చర్మానికి సరిపోయే చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగించాలి. వర్షాకాలంలో ఆరోగ్యకరమైన సమతుల్యమైన ఆహారాన్ని తీసుకొని చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. చర్మ సమస్యలు తీవ్రంగా ఉంటే లేదా తగ్గకపోతే చర్మ వైద్యులను సంప్రదించాలి. వర్షాకాలంలో తేమ పెరగడం వల్ల వచ్చే చర్మ సమస్యలకు పసుపు మరియు వేప ప్రభావవంతమైన ఇంటి నివారణలుగా చెప్పబడ్డాయి.పసుపుతో చర్మ సమస్యల నుండి రిలీఫ్ఇవి రెండూ బ్యాక్టీరియా వ్యతిరేక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి చర్మ సమస్యలను ఎదుర్కొనేందుకు సహాయపడతాయి. పసుపు దాని చికిత్స లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇది కర్కుమిన్ను కలిగి ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది. బ్యాక్టీరియాను ఎదుర్కొంటుంది. ప్రభావిత ప్రాంతాలలో పసుపు రాయడం చర్మం చికాకు నుండి ఉపశమనం కలిగిస్తుంది.ఈ నీరు బరువు తగ్గటానికే కాదు చర్మ సౌందర్యానికి దివ్యౌషధంవేపతోనూ స్కిన్ కు బెనిఫిట్స్ వేప ఆకులు బ్యాక్టీరియా వ్యతిరేక సమ్మేళనాలతో సమృద్ధిగా ఉంటాయి. వీటిని ముద్దగానూ లేదా స్నానానికి వేడినీటిలో ఉపయోగించవచ్చు. వేప చర్మాన్ని శుభ్రపరచడంలో మరియు సంక్రమణలను నివారించడంలో సహాయపడుతుంది.





# ఈ సీడ్స్.. హెల్త్ బెనిఫిట్స్ తెలిస్తే వదలరు బాస్

గుమ్మడి గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో మెగ్నీషియం, జింక్, హెల్తీ ఫ్యాట్.. వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి వీటిని ప్రతిరోజు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. జుట్టు రాలడాన్ని కూడా ఇది అరికట్టగలుగుతుంది. గుమ్మడి గింజల్లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కాల్షియం లోటును ఇది భర్తీ చేస్తుంది. ఫలితంగా ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడుతుంది."భారత్-పాక్ మ్యాచ్ పై తేల్చేసిన సౌరవ్ గంగూలీ..! కీలక వ్యాఖ్యలు ..!"పంప్ కిన్ సీడ్స్ లల్లో జింక్ శాతం అధికంగా ఉంటుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. గాయాలు త్వరగా మానడానికి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడానికి ఇది ఉపయోగపడుతుంది. జింక్ రోగ నిరోధక లోపాలను నియంత్రించ డంలో కూడా ఈ గుమ్మడి గింజలు కీలక పాత్ర పోషిస్తాయి. గుమ్మడి గింజలలో ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండెకు చాలా మంచివి. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. వీటిల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉంటుంది. ఇది మంచి నిద్రను కలిగిస్తుంది. మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవచ్చు. మానసిక ఆందోళన తగ్గుతుంది.నిద్రపోయే ముందు గుమ్మడి గింజలు తింటే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది."సైనికుల రక్తం కంటే చిల్లర ఎక్కువైందా ? భారత్-పాక్ ఆసియాకప్ మ్యాచ్ పై దుమారం..!"పంప్ కిన్ సీడ్స్.. పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే మంచి బ్యాక్టీరియా వృద్ధికి తోడ్పడుతుంది. గుమ్మడి గింజల్లో కెరోటినాయిడ్స్, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ను తగ్గిస్తాయి. శరీరంలో మంటను తగ్గిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.గుమ్మడి గింజలు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి.గుమ్మడి గింజల్లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గుమ్మడి గింజల్లోని ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు, జింక్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, జుట్టును బలంగా చేయడానికి సహాయపడతాయి. ఈ పోషకాలు మొటిమలను తగ్గిస్తాయి. చర్మం పొడిబారకుండా కాపాడుతాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి.

# ఆరోగ్యానికి బంగారం, వజ్రాల గని... సీతాఫలం!




సీతాఫలం పండు రుచికరమైనదే కాకుండా, అనేక పోషకాలతో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. శీతాకాలంలో మాత్రమే లభిస్తుంది. దీన్ని పోషకాల గని అని చెప్పొచ్చు.విటమిన్ సి: రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది, శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంతోపాటు యాంటీఆక్సిడెంట్గా పనిచేసి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను కాపాడుతుంది. విటమిన్ బి కాంప్లెక్స్: మెదడు ఆరోగ్యానికి కీలకమైనది, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది."నెలలో ఎన్నిసార్లు శృంగారంలో మంచిదో తెలుసా..?"కంటి ఆరోగ్యానికి మంచిదిఐరన్: రక్తహీనతను నివారించి హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఫైబర్: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. కాల్షియం, ఫాస్ఫరస్: ఎముకలు మరియు దంతాల ఆరోగ్యానికి అవసరం. విటమిన్ ఏ: కంటి ఆరోగ్యానికి, చర్మ ఆరోగ్యానికి మంచిది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: సీతాఫలంలో ఉండే అధిక ఫైబర్ జీర్ణ వ్యవస్థకు చాలా మంచిది. ఇది మలబద్ధకాన్ని నివారించడం, పేగు కదలికలను సులభతరం చేయడం, ఆరోగ్యకరమైన ప్రేగు మైక్రోబయోమ్ను ప్రోత్సహిస్తుంది.చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుందిపొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది, తద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల సీతాఫలం రక్తహీనతతో బాధప దేవారికి మంచిది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచి, శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెం ట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, చర్మం యవ్వనంగా, కాంతివంతంగా ఉండేలా చేస్తాయి. ఇది చర్మ కణాల పునరుద్ధరణకు కూడా సహాయపడుతుంది.గింజల్లో విష పదార్థా లుసీతాఫలంలోని పోషకాలు జుట్టు కుదుళ్లను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అధిక ఫైబర్ కంటెంట్ వల్ల సీతాఫలం తిన్న తర్వాత కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. సీతాఫలం గర్భిణీ స్త్రీలకు కూడా మంచిది. ఇది గర్భస్రావాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కడుపులోని శిశువు మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధికి, రోగనిరోధక శక్తి మెరుగుదలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. సీతాఫలం గింజలు, తొక్కలో కొన్ని విషపదార్థాలు ఉంటాయి. కాబట్టి వాటిని తినకూడదు. పండు గుజ్జును మాత్రమే తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారు మితంగా తీసుకోవాలి లేదా వైద్యుని సలహా ప్రకారం తీసుకోవాలి.

# రోజూ మిరియాలు తింటే - ఈ సమస్యలకు దివ్యౌషధం..!!

మిరియాలు సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు. పలు రకాల సమస్యలకు దివ్యౌషధం. ఆహారంలో రుచితో పాటుగా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయి. మిరియాల్లో సి, కె విటమిన్లు, ఫైబర్, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మిరియాల్లోని యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియాల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. దీంతో, ఇవి జీర్ణక్రియ నుంచి షుగరు నియంత్రణలోనూ మేలు చేస్తుంది. ఆరోగ్య పరంగా ఇతర సమస్యల నివారణకు ఉపయోగపడుతుంది. మిరియాలు జీర్ణరసాలు, ఎంజైమ్?ల ఉత్పత్తిని ప్రేరేపించి, ఆహారం త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుం దని నిపుణులు చెబుతున్నారు. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్ చడంలో సహాయపడుతుంది. మిరియాలలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయని, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, బ్రోన్కైటిస్, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలకు ఉపశమనం కలిగిస్తుందని నిపు లు పేర్కొన్నారు. మిరియాలు శ్లేష్మాన్ని తగ్గించడంలో సహాయపడతాయని.. వీటిని పాలు, పసుపు, మిరియాల పొడి కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుందని సూచిస్తున్నారు. జ్వరాలు, గ్యాస్ట్రిక్, శ్వాసకోశ, మూత్ర వ్యాధుల ఆయుర్వేద చికిత్సలో దీనిని వినియోగించే వారని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మిరియాలు శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుందని, తద్వారా ఒబెసిటీ నిరోధించడంలో సహాయపడుతుంది. నల్లమిరియాలు బరువు తగ్గడంలో సహాయపడతాయని, అంతేకాకుండా సైనస్, ఉబ్బసం, నాసి రద్దీని నయం చేస్తుందని, ఇది క్యాన్సర్, గుండె, కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని కూడా శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి కణాలను రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేసి, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. నల్ల మిరియాలు ప్రధాన ఆల్కలాయిడ్ భాగం పైపెరిన్?,



వివిధ క్యాన్సర్లలో యాంటీ ట్యూమర్ కార్యకలాపాలను కలిగి ఉంటుందని పేర్కొన్నారు. మిరియాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.ఇందులోని 'పైపెరిన్' అనే రసాయనం ఇన్సులిన్ సున్నితత్వా పెంచి, మధుమేహాన్ని సమర్థవం గా నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూసి, గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. అయితే, దీర్ఘ కాలిక సమస్యలు ఉన్నవారు మాత్రం వైద్యుడి సూచన మేరకే విరివిగా మిరియాలను వినియోగించటం మంచిది.




# వరల్డ్ బాక్సాఫీస్ ని షేక్ చేసేందుకు సిద్ధమా..?




భారతీయ సినిమా ప్రస్తుతం వరల్డ్ సినిమాకు ధీటుగా మూవీస్ చేస్తుంది. కళ్లు చెదిరే అద్భుతాలు.. విజువల్ గ్రాండియర్ మన దగ్గర చేస్తున్నారు. ఇదివరకు హాలీవుడ్ సినిమాలు చూసి మనం సినిమాలు చేసే వాళ్లం. కానీ ఇప్పుడు అక్కడ వాళ్లు మన ఇండియన్ సినిమాలను.. కథలను రిఫరెన్స్ గా తీసుకుని సినిమాలు చేసే రేంజ్ కి ఎదిగాం. ఇప్పటికే హాలీవుడ్ సినిమాల రేంజ్ కి ఇండియన్ సినిమాలు ప్రభావం చూపిస్తున్నాయి. రాబోతున్న మరికొన్ని క్రేజీ కాంబినేషన్స్ కూడా వరల్డ్ వైడ్ గా సినీ ప్రియులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ సినిమాలతో కచ్చితంగా పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ షేక్ చేస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రాబోతున్న క్రేజీ కాంబినేషన్స్ వాటి మేనియా ఏంటన్నది ఒకసారి చూద్దాం. హాలీవుడ్ కి ధీటుగా.. పాన్ ఇండియాగా వస్తున్న రామాయణ్ సినిమా.. ఈమధ్యనే టీజర్ తో సర్ ప్రైజ్ చేసింది. విజువల్స్ పరంగా హాలీవుడ్ కి ధీటుగా ఈ సినిమా ఉండబోతుందని శాంపిల్ చూస్తేనే అర్థమవుతుంది. నితీష్ తివారి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా సినీ ప్రియుల మనసులు గెలిచేలా ఉంది. ఈ సినిమాపై ఉన్న అంచనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆల్రెడీ హాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడ్డ రాజమౌళి ఈ సినిమాను వేరే లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడు. మహేష్, రాజమౌళి కలిసి మొదటిసారి చేస్తున్న ఈ సినిమా సెన్సేషన్ అనిపించుకోవాలని చూస్తుంది. ఈ మూవీతో జక్కన్న వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ షేక్ చేయాలని చూస్తున్నాడు. పుష్ప తో అదరగొట్టిన అల్లు అర్జున్ నెక్స్ట్ అట్లీతో ఒక అదిరిపోయే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా నిజంగానే హాలీవుడ్ సూపర్ హీరో మూవీస్ లో ఒకటిగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. అట్లీ మాత్రం ఈ సినిమా సినీ లవర్స్ కి మర్చిపోలేని విజువల్ ట్రీట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యాడు. ఎన్టీఆర్ తో త్రివిక్రం మైథాలజీ ఇక నెక్స్ట్ ఎన్టీఆర్ తో త్రివిక్రం చేస్తున్న మైథాలజీ సినిమా కూడా టాప్ రేంజ్ లో ఉండబోతుంది. ఈ సినిమా విషయంలో త్రివిక్రం ప్లానింగ్ వేరే లెవెల్ లో ఉందట. తన కెరీర్ లో గురూజీ తొలిసారి ఒక భారీ సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా కాన్సెప్ట్ మిగతా అంతా కూడా ఎవరి ఊహలకు అందవని అంటున్నారు. సందీప్ వంగ యానిమల్ తర్వాత చేస్తున్న సినిమా స్పిరిట్. ప్రభాస్ లాంటి మాస్ కటౌట్ కి అదే రేంజ్ ఫోర్స్ ఉన్న డైరెక్టర్ దొరికితే ఎలా ఉంటుందో స్పిరిట్ తో తెలుస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తాడు. ఈ సినిమా గురించి కూడా వరల్డ్ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.



# బికినీ కంటే ఘాటుగా దివి స్టన్నింగ్ లుక్!

టాలీవుడ్‌లో గ్లామర్‌తో పాటు అటిట్యూడ్‌కి కూడా ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న యంగ్ బ్యూటీ దివి వాద్య. బిగ్‌బాస్ షోతో పాపులర్ అయిన ఈ గ్లామరస్ బ్యూటీ ఆ తర్వాత సినిమాలు, ఫ్యాషన్ షోస్, వెబ్ కంటెంట్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దివి చేసే ఫోటోషూట్లు తరచూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బాలి ట్రిప్‌లో ఆమె వేసుకున్న గ్రీన్ డ్రెస్‌లో ఆమె పెట్టిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హీటెక్కిస్తున్నాయి. గ్రీన్ మల్టీషేడెడ్ డిజైనర్ అవుట్‌ఫిట్‌లో దివి చేసిన ఈ ఫోటోషూట్ గ్లామర్, నేచురల్ వాతావరణం కలబోతగా ఆకట్టుకుంటోంది. ఫీల్డ్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఆ డ్రెస్‌లో ఆమె చలాకీగా ఇచ్చిన పోజులు అందాన్ని ఓ కొత్త కోణంలో చూపిస్తున్నాయి. తళతళలాడే స్కిన్ టోన్, లాంగ్ హెయిర్, సింపుల్ మేకప్‌తో దివి ఇచ్చిన అటిట్యూడ్ కూడా ఈ లుక్స్‌కు హైలైట్ అయ్యింది. ఈ గ్లామరస్ లుక్ బికినీకి ఏమాత్రం తీసిపోనిది అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. ఆ తర్వాత 'ఎటిఎం', 'రుద్రంగి' వంటి సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసింది. అయితే ఆమె అందానికి టాలీవుడ్‌లో ఇంకా అంతగా క్లిక్కయ్యే రోల్స్ రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ రెట్టింపైపోతోంది.



ఈ మధ్యకాలంలో దివి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడ కొన్ని వెబ్ షోస్, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తోంది. ట్రెడిషనల్ నుండి ట్రెండీ ఫ్యాషన్ వరకూ ఆమె ఫోటోషూట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్లామర్‌తో పాటు క్యారెక్టర్ నెరేటివ్ ఉన్న పాత్రలపై దివి ఆసక్తిగా ఉంది. తనను నటిగా నిరూపించుకోవాలన్న ఆతృత ఆమె పనితనంలో స్పష్టంగా కనిపిస్తోంది.

# వ్వావ్ తమన్నా..!

మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా కెరీర్ జర్నీ, లవ్ స్టోరి గురించి తెలిసిందే. టాలీవుడ్ -కోలీవుడ్- బాలీవుడ్ లో ఈ భామ చాలా కాలంగా మూడు ముక్కలాట ఆడుతోంది. పెద్ద స్టార్ల సరసన అవకాశాలు దక్కకపోయినా, తెలివిగా లాంగ్ రన్ ని కొనసాగిస్తోంది. మరోవైపు సోషల్ మీడియాల్లోను తమన్నా స్పీడ్ ఏమాత్రం తగ్గడం లేదు. తాజాగా మనీష్ మల్హోత్రా డిజైనర్ లెహంగాలో ఈ బ్యూటీ తళుక్కున మెరిసింది. మిల్కీ బ్యూటీ అందాలకు వ్వావ్! అంటూ అభిమానులు థమ్సప్ ఇస్తున్నారు. సంథింగ్ స్పెషల్ గా ఉందే! మనీష్ జీ డిజైనర్ దుస్తుల్లో గ్లాం అవతార్ ఒక గొప్ప అనుభూతి అని మిల్కీ బ్యూటీ ఆనందం వ్యక్తం చేసింది. ఆ కోచర్ పార్టీ ప్రత్యేకమైనది... ఎంత అద్భుతమైన రాత్రి.. అనేది స్వచ్ఛమైన కవిత్వం.. మీలాగా ఎవరూ గ్లామరస్‌గా మార్చలేరు! అంటూ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ప్రశంసించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తమన్నా భాటియా సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెలా 2'లో కనిపించింది. అశోక్ తేజ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హెబా పటేల్ కూడా మరో కథానాయిక. అజయ్ దేవ్‌గన్ 'రైడ్ 2'లో నాషా అనే ప్రత్యేక



పాటలో నర్తించింది. 'డేరింగ్ పార్ట్‌నర్స్' అనే అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్‌లో దయానా పెంటీతో కలిసి తమన్నా కనిపించనుంది. ఈ సిరీస్‌లో జావేద్ జాఫెరి - నకుల్ మెహతా తదితరులు నటించారు. ఈ సిరీస్ విడుదల తేదీని ఇంకా ప్రకటించలేదు. అజయ్ దేవగన్ - సంజయ్ దత్ లతో పాటు అడ్వెంచర్ థ్రిల్లర్ 'రేంజర్'లో తమన్నా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్ ఫారెస్ట్ రేంజర్ గా - సంజయ్ దత్ విలన్ గా కనిపించనున్నారు. జగన్ శక్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం 2026 లో విడుదల కానుంది.

# అతడు 2.. అనుకుంటే సరిపోదు..?



సూపర్ స్టార్ మహేష్ త్రివిక్రం కాంబినేషన్ లో వచ్చిన సినిమా అతడు. 2005 లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా స్టైలిష్ యాక్షన్ మూవీగా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. మణిశర్మ మ్యూజిక్, మాటల మాంత్రికుడు త్రివిక్రం మాయాజాలం సూపర్ స్టార్ ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ ఇచ్చింది. ఐతే అతడు సినిమాను మళ్లీ రీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. సినిమా 4కె వెర్షన్ ని సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా ఆగష్టు 9న రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ రిలీజ్ కోసం జయభేరి ఆర్ట్స్ అధినేత సీనియర్ యాక్టర్ మురళీ మోహన్ రంగంలోకి దిగారు. సినిమాను నిర్మించింది ఆయనే అని తెలిసిందే. అతడు సినిమా మహేష్, త్రివిక్రం ల కలయికలో ఏర్పడిన తొలి సినిమా ఈ సినిమా 4కె ప్రింట్ మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. అతడు 2 ఉంటుందా.. టాలీవుడ్ స్టైలిష్ యాక్షన్ సినిమాల్లో అతడు ఒకటి. ఐతే ఈ సినిమా రీ రిలీజ్ సందర్భంగా మురళీ మోహన్ ని అతడు 2 ఉంటుందా అని రిపోర్టర్స్ అడిగారు. దానికి ఆయన ఆన్సర్ ఇస్తూ అతడు 2 ఉంటే అది మహేష్, త్రివిక్రం మాత్రమే చేయాలి. వేరే వాళ్లతో తీసే ఛాన్స్ లేదని అన్నారు. సంథింగ్ స్పెషల్ గా ఉందే! అతడు 2 అసలు ఉంటుందా అంటే అనుకున్నంత ఈజీ అయితే కాదు. ఎందుకంటే మహేష్, త్రివిక్రం మళ్లీ కలిసి పనిచేయడం ఇప్పుడప్పుడే జరగదు. గుంటూరు కారం సినిమాతో వీళ్లిద్దరు కలిసి పనిచేశారు. మళ్లీ అతడు 2 కథ కుదిరి సెట్ అవ్వాలంటే అది కుదరదనే చెప్పాలి. అతడు పవన్ కళ్యాణ్.. అతడు బ్యాక్ స్టోరీ గురించి ఒక లుక్కేస్తే.. త్రివిక్రం ఈ కథను ముందు పవన్ కళ్యాణ్ కి చెప్పారు. ఐతే ఆ సినిమా కథ వినే టైం లో పవన్ కాస్త మత్తుగా ఉండి నిద్రపోయాడట. కథ మొత్తం అయ్యాక లేచారట. ఐతే ఆయనకు అంతగా ఇంట్రెస్ట్ లేదని పవన్ కళ్యాణ్ ని వదిలి సూపర్ స్టార్ మహేష్ తో సినిమా చేశాడు త్రివిక్రం. అతడు సినిమా లో మహేష్ సరసన త్రిష హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా తర్వాత మహేష్ తో త్రివిక్రమ్ ఖలేజా, గుంటూరు కారం సినిమాలు చేశారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**